క్లుప్తంగా

ఆరోగ్య శ్రీ యాప్‌పై అవగాహన అవసరం

గుడివాడరూరల్: పేద ప్రజల ఆరోగ్య పర్యర క్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేప డుతోందని ఎంపీడీఓ అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం సచివాలయం వద్ద శుక్రవారం ఆరోగ్య శ్రీ యాప్‌పై సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ డీఓ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య శ్రీ యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. యాప్‌పై సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అవగా హన కలిగి ఉండాలని సూచించారు. సచివా లయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్య దర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయానికి విరాళం



గుడివాడరూరల్: బంటుమిల్లి రోడ్డులో వేంచే సిప భీమేశ్వర ఆలయం ఐదు అంతస్తుల రాజ గోపుర నిర్మాణ పనుల నిమిత్తం అడుసుమిల్లి రజనీకుమారి జ్ఞాపకార్థం ఆమె కుమారులు దుగ్గిరాల శివచంద్, నాగచైతన్య శుక్రవారం రూ.10,116 విరాళంగా సమర్పించారు. దేవ స్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ చందాల హరి రాంబాబుకు ఈ చెక్కు అందజేశారు. దేవస్థాన ఈఓ షణ్ముగ నటరాజన్, కమిటీ సభ్యుడు తుంపుడి నాగ సాంబశివరావు పాల్గొన్నారు.

7న మండల పరిషత్ సమావేశం

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి మండల పరి షత్ సర్వసభ్య సమావేశం ఈ నెల ఏడో తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశంపు హాలులో జరుగుతుందని ఎంపీడీఓ పి.మల్లీశ్వరి శుక్ర వారం తెలిపారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారా యణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు. మండలంలో జరిగే అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై ఆ సమావే శంలో చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ముదినేపల్లి రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీపీ రామి శెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరె క్టర్ గంటా సంధ్య లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని పెదపాలపర్రు, గురజ గ్రామా ల్లోని జగనన్న కాలనీల్లో లబ్ధిదారులతో శుక్ర వారం సమావేశాలు నిర్వహించారు. వచ్చే జన వరి నాటికి ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందుకు అనుగుణంగా లబ్ధి దారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. నిర్మాణాల దశలను బట్టి ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. డ్వాక్రా గ్రూపుల్లోని సభ్యు లకు అదనంగా బ్యాంకుల నుంచి రుణం అంది స్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులూ దశలవారీగా ఏర్పాటుచేస్తు న్నట్టు చెప్పారు.

ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని చినకామన పూడిలో చేపల మేతల పరిశ్రమ నిర్మాణ పను లను గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. దీని నిర్మాణం వల్ల విడుదలయ్యే వ్యర్థాలు స్థానిక పంట పొలాలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ నిర్మాణ ప్రాంతాల్లో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేనందున కాలుష్యపు నీరంతా పంట పొలాల్లోకి వెళ్లి నష్టం కలిగించే ప్రమాదం ఉంద న్నారు. పంచాయతీ అనుమతి ఇవ్వడానికి నిరా కరించినప్పటికీ పరిశ్రమ నిర్మాణం ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. దీనిపై కోర్టులో సైతం కేసు నడుస్తోందని, నిర్మాణ పనులు చేప ట్టడానికి అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: నున్న 220 కేవీ సబ్ స్టేషన్‌లో నున్న – గుడివాడ సర్క్యూట్–2 ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎల క్ట్రికల్ ఈఈ జి.జయకర్‌రాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాం తాలు, రూరల్ మండలంలో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదా రులు సహకరించాల్సిందిగా కోరారు.

నేటి నుంచి ఓటర్ల ప్రత్యేక అవగాహన శిబిరాలు

కైకలూరు: ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలతో శని, ఆదివారాల్లో నియో జకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్టు కైకలూరు నియోజకవర్గ ఎలక్టో రల్ రిజిస్ట్రేషన్ అధికారి కె.బాజ్జి శుక్రవారం చెప్పారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించ డం, మార్పులకు సంబంధించిన అర్జీలను బీఎల్‌ఓలు తీసుకుంటారన్నారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

పేదల ఇళ్లల్లో సంక్షేమ కాంతులు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



భట్లపెనుమర్రులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

భట్లపెనుమర్రు(మొవ్వ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లల్లో సంక్షేమ కాంతులు విరాజిల్లుతున్నాయని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మొవ్వ మండలం భట్ల పెనుమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. తొలి రోజు ఇస్లామ్‌కాలనీలో ప్రారంభించి మల్లికార్జున పురం, బీసీ కాలనీల్లో పర్యటించారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికా రులు గ్రామంలోని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివ రిస్తూ బ్రోచర్‌ని అందజేశారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేశాం కాబట్టే ప్రజల్లోకి ధైర్యంగా వస్తున్నామన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు మరలా పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రజలు మరిచిపో లేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇస్లామ్ కాల నీకి ప్రధాన రహదారి కావాలని, అంతర్గత రహ దారులను అభివృద్ధి చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకుడు షేక్ కాంతారావు చిత్రపటానికి పూల మాల లేసి నివాళులర్పించారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, సర్పంచ్ మట్టా ఇందిర, తహసీల్దార్ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీఓ జి.సుధాప్రవీణ్, నాయకులు అంగడాల నగేష్, చెలసాని వెంకట రత్నం, కొండ మంచిలి నాంచారయ్య, పెనుమచ్చు ఏసురత్నం, అంగడాల సుబ్బారావు, గొరిపర్తి వీర వెంకటే శ్వరమ్మ, షేక్ మస్తాన్‌వలి పాటు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సాగునీటి సమస్య పరిష్కారం



ఎమ్మెల్యే సౌజన్యంతో మూలమలుపుల వద్ద ఏర్పాటు చేసిన ఆయిల్ ఇంజిన్లను పరిశీలిస్తున్న రైతులు

పామర్రు: మండల కేంద్రమైన పామర్రు గ్రామం లోని రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చొరవతో పరిష్కారం అయింది. స్థానిక బల్లిపర్రు లాకులు, పంట పొలా లను ఈ నెల ఒకటో తేదీన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పరిశీలించారు. ఆ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరిం చారు. సాగు నీరు అందటం లేదని ఫిర్యాదుచేశారు. స్పందించిన ఎమ్మెల్యే కైలే, తగు చర్యలు తీసుకో వాలని అధికారులను కోరారు. స్థానిక మూల మలుపుల వద్ద ఉన్న పుల్లేరు నుంచి నాలుగు ఆయిల్ ఇంజిన్లను తన సొంత నిధులతో ఏర్పాటు చేసి ఇంజిన్ల ద్వారా పుల్లేరులోని నీటిని తోడించి పంట కాలువల ద్వారా పొలాలకు అందిస్తున్నారు. స్థానిక అసీస్సీ హైస్కూల్ వెనుక పుల్లేరు నుంచి, వాణి సదన్ వద్ద ఉన్న పంట కాలువ వద్ద మరో రెండు ఇంజిన్లను ఏర్పాటు చేసి మొత్తం 350 ఎకరాలలో సాగుకు నీటిని అందిస్తున్నారు. ఆయిల్ ఇంజిన్ల పనితీరును రైతులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మర్రెడ్డి అంజిరెడ్డి, ఆరుమళ్ల వంశీ వెంకట రామి రెడ్డి, మావులూరి శ్రీనివాసరెడ్డి, మంగం సుబ్బా రవు, కుంపటి సురేష్, ఉప్పలపాటి రామాంజనే యులు, పడమట వెంకట్రావ్, కురుమద్దాలి నీటి సంఘ మాజీ అధ్యక్షుడు మండవ వెంకటకృష్ణా రావు, పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాస రావు పరిశీలించారు.

డిజిటల్ సేవలపై కళాజాత



కైకలూరు: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అంది స్తున్న డిజిటల్ ఆర్థిక సేవలపై అవగాహన కల్పిస్తూ కైకలూరు, గోపవరం కేంద్రాల వద్ద కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు శుక్రవారం ప్రదర్శించిన కళా జాత ఆకట్టుకుంది. డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవ గాహనలో భాగంగా పొదుపు ఖాతాల ప్రారంభం, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం రూపే, డెబిట్ కార్డు వాడకం వంటి అంశా లపై నాటికలు, పాటల రూపంలో కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. కై కలూరు బ్రాంచ్ మేనేజర్ స్తోత్రరాజు మాట్లాడుతూ కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ, నాబార్డ్ సౌజన్యంతో ప్రజలకు బ్యాంకు డిజిటల్ సేవలపై అవగాహన కలిగిస్తున్నట్టు చెప్పారు. సూపర్‌వైజర్ సాయి కృష్ణ, కై కలూరు సొసైటీ సెక్రటరీ గుడివాడ రామ చంద్రరావు, పలువురు బ్యాంకు ఖాతాదారులు హాజరయ్యారు.

అందరి భాగస్వామ్యంతోనే అవినీతి నిర్మూలన



ప్రసంగిస్తున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు

పామర్రు: దేశంలో పాతుకుపోయిన అవినీతి మహ మ్మారిని సమూలంగా అంతమొందించాలంటే అందరి భాగస్వామ్యం తప్పనిసరి అని యూని యన్ బ్యాంక్ పామర్రు శాఖ మేనేజర్ జి.శేష గిరిరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో బ్యాంక్ నిర్వహిస్తున్న విజిలెన్సు అవేర్‌నెస్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విద్యార్థు లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ.. దేశ ప్రగతికి అవినీతి అడ్డంకిగా మారిందన్నారు. దీని నిర్మూలనకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలనకు పాటించా ల్సిన మార్గాలను వివరించారు. అవినీతి నిర్మూల నపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అనం తరం కళాశాల ప్రిన్సిపాల్‌ను బ్యాంక్ అధికారులు ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ప్రభ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డెప్యూటీ బ్యాంక్ మేనేజర్ వసుధ జనవేశ్వరరావు, ఆర్‌డీవో దిలీప్, క్యాషియర్ సాయి శ్వేత, కళాశాల అధ్యాపకులు చౌదయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సత్తాచాటిన వీకేఆర్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు



బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

గుడివాడరూరల్: ఇటీవల గుడివాడలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నీడ్ ఫర్ మ్యాన్ మేకింగ్ ఎడ్యుకేషన్ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తాచాటి బహు మతులు సాధించారని వీకేఆర్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. బీటెక్ మొదటి సంవత్సరం ఎల క్ట్రానిక్స్ విద్యార్థినులు కె.నాగరమ్య మొదటిస్థానం, ఎస్.లక్ష్మి ద్వితీయస్థానం సాధించారని పేర్కొన్నారు. వీరికి సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు జ్ఞాపి కలు, ప్రశంసా పత్రాలను కళాశాల సెక్రటరీ, కరస్పాం డెంట్ వేములపల్లి కోదండరామయ్య చేతుల మీదుగా అందజేశారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్, విభాగాధిపతి డాక్టర్ వి.జె.దేవరాజ్, కల్చరల్ కోఆర్డినే టర్ ఎన్.ముత్యాలు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అసిస్సీ విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, కరస్పాండెంట్

పామర్రు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని అసిస్సీ హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ వలసా సభాషి యన్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థు లను ఆమె శుక్రవారం అభినందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. లాంగ్ జంప్‌లో బి.కరుణ్ కుమార్, షర్మిల, ట్రిబుల్ జంప్‌లో డి.దయాకర్, రోప్ స్కిప్పింగ్‌లో పి.ఆదర్శ, జి.మహిమ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు, వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు మట్టా గ్లాడిసన్, శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సిస్టర్ మెర్సీజోసఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మొవ్వ విద్యార్థిని



ఎంపికైన విద్యార్థిని యామినితో హెచ్‌ఎం, కోచ్‌లు

మొవ్వ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధ వారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిం చిన ఉమ్మడి కృష్ణ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో మం డల కేంద్రం మొవ్వ గ్రామంలోని శ్రీమండవ కన కయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికై నట్లు హెచ్‌ఎం ఎస్.సాంబశివరావు తెలిపారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బండారు యామిని మూడు కిలోమీటర్ల వాకింగ్ పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు వెల్లడించారు. విద్యా ర్థిని, కోచింగ్ ఇచ్చిన పీడీలు అప్పికట్ల రామారావు, మండలి మనోహరిని హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యా యులు, సిబ్బంది అభినందించారు.

సామర్థ్య పరీక్షలకు 896 మంది హాజరు



కూచిపూడిలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

మొవ్వ: పాఠశాలల్లో విద్యా వ్యవస్థ స్వరూపాన్ని, ప్రాంతాల వారీగా అమలవుతున్న అభ్యసనను అంచనా వేసేందుకు స్టేట్ ఎడ్యుకేషన్ ఎచీవ్‌మెంట్ సర్వే–2023(ఎస్‌ఈఏఎస్)లో భాగంగా శుక్రవారం విద్యార్థుల సామర్థ్యంపై అంచనా పరీక్షను మొవ్వ మండలంలో నిర్వహించారు. 914 మంది విద్యార్థు లకు 896 మంది హాజరయ్యారని కాటూరి శ్రీలక్ష్మి తెలిపారు. మండలంలో ఎంపిక చేసిన 21 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 3, 6, 9 తరగతి విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆయా పాఠ శాలల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు వ్యవహరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

కొమరవోలు(పామర్రు): కృష్ణా జిల్లా సహకార కేం ద్ర బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించేందుకు శుక్ర వారం కళాజాత నిర్వహించారు. మండలంలోని కొమరవోలు ప్రాథమిక పాఠశాల వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ అందిస్తున్న పథకాలు, అకౌంట్‌లు, డిపాజిట్‌లతో పాటు డిజి టల్ లావాదేవీల గురించి కళాజాతలో వివరిం చారు. నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్థానిక పీఏసీఎస్ అధ్యక్షులు శింగవరపు రామచంద్రరరావు, కార్య దర్శి ఆరుణ్, కంప్యూటర్ ఆపరేటర్ తేజ, గ్రామ రైతులు, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనతో అభివృద్ధి సాధ్యం

కలిదిండి: అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిదిండి శాఖ మేనేజర్ శ్రీరామచంద్రమూర్తి చెప్పారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవినీతి నిర్మూలన, మన దేశ ప్రగతి కార్యక్రమంపై పేట కలిదిండి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగా హన సదస్సు శుక్రవారం నిర్వహించారు. అవినీతి రహిత సమాజంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజమోహన్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ తేజ, బ్యాంక్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్‌లో...

విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగా హన సదస్సును యూనియన్ బ్యాంకు శ్రీహరి పురం బ్రాంచి ఆవరణలో శుక్రవారం నిర్వహిం చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సేవలకు ఎలాంటి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని మేనే జర్ బి.సురేష్ ఈ సందర్భంగా చెప్పారు. అనం తరం స్థానిక సచివాలయం వద్ద సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. డిప్యూటీ మేనేజర్ ఎస్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా పరమేశ్వరుడికి అన్నాభిషేకం



పామర్రులోని రేణుకా పరమేశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

పామర్రు: స్థానిక విజయవా డరోడ్డులో ఉన్న అంకమ్మ తల్లి దేవస్థానంలోని రేణుకా పరమేశ్వరుడికి శుక్రవారం ఘనంగా అన్నాభిషేక నిర్వ హించారు. తొలుత ఆల యంలో స్వామికి పంచామృ తాలతో అభిషేకాలను జరి పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామికి అన్నాభిషేకం చేశారు. రుద్ర, శ్రీసూక్త నవగ్రహ పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో దేవి హోమం చేశారు. స్వామికి నిర్వహించిన అన్నాభిషేకం అన్నంతో వచ్చిన భక్తులు అందరికీ అన్న సమారాధన చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వరదా అప్పారావు, కమిటీ సభ్యులు ఉటుకూరి ఉమా మహేశ్వరరావు, మేకా పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

జిల్లా హౌసింగ్ పీడీ సూర్యనారాయణ



రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను ప్రారంభించిన పీడీ సూర్యనారాయణ, అధికారులు

గుడివాడరూరల్: గుడివాడ మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా హౌసింగ్ అధికారులు ముమ్మరంగా చర్యలు చేప ట్టాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.వి. సూర్యనారాయణ ఆదేశించారు. మల్లాయపాలెం, దొండపాడు గ్రామాల్లోని జగనన్న కాలనీలను హౌసింగ్ అధికారులతో కలసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఎంత మేర ఇళ్ల నిర్మాణాలు జరి గాయి, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించి జగనన్న కాల నీల్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింద న్నారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, డ్రెయినేజీ, తాగునీరు తదితర మౌలిక వసతులు ఏ విధంగా కల్పించారో సంబంధిత అధికారులతో లబ్ధిదారు లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతం చేయాలన్నారు. దీనివల్ల లబ్ధిదారు లకు కూడా వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హౌసింగ్ డీఈఈ రామోజీనాయక్, ఉపాధిహామీ ఈసీ రామకృష్ణ, డీఏ రమేష్, హౌసింగ్‌శాఖ అధికారులు, సచివా లయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.వి.సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని మల్లాయపాలెంలో రూ.56 వేలతో నిర్మించిన రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, దొండపాడులో రూ.40 వేలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకుని భూగర్భ జలాలను పెంచేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో తోడ్పడతాయని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వ సం క్షేమ పథకాలు కూడా ప్రతి ఒక్కరికీ అందేలా సచివా లయ, వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసింద న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హుల ఇళ్ల వద్దకే వెళ్లి సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. ఎంపీడీఓ అనగాని వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, స్నేహలత, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు



గుడ్లవల్లేరు: ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎ స్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశి భూషణ్ అన్నారు. శుక్రవారం చినగొన్నూరులో జల జీవన మిషన్ కింద రూ.41 లక్షలతో కుళా యిలు, కట్టవానిచెరువులో రూ.57.50 లక్షలతో నూతన మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు శుక్ర వారం భూమిపూజ చేశారు. ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు ముక్కు సోమేశ్వరరావు, సర్పంచి కోటప్రోలు నాగు, ఏఈ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వాహనాలకు జీపీఎస్ అమర్చాలి

మండవల్లి: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రవా ణా చేసే రైతులు ట్రాక్టర్, లారీలకు జీపీఎస్ అమ ర్చాలని మండల వ్యవసాయాధికారి షేక్ జరీనా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరా లకు రైతుభరోసా కేంద్రాల్లో వీఏఏలను సంప్రదిం చాలని సూచించారు.

అయ్యప్పకు విశేషపూజలు



పామర్రు: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామికి శుక్రవారం విశేష పూజా కార్యక్రమా లను నిర్వహించారు. అయ్యప్ప స్వామి 18 మెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని పంచా మృతాలతో విశేషంగా అభిషేకించారు. అనం తరం శత సహస్ర నామాలతో పూజించి, శరణు ఘోష చేశారు. గురుస్వాములు బొగ్గరపు సాయిబాబు, నాని ఆధ్వర్యంలో ఈ పూజలు జరి గాయి. భక్తులు చక్రవర్తి, ఘంటసాల సాయిరాం , వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

తోట్లవల్లూరు: వ్యక్తి అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. మండ లంలోని రొయ్యూరు శివారు తోడేళ్లదిబ్బలంకకు చెందిన మైలు రమేష్(34) గత నెల పదో తేదీ నుంచి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భార్యతో ఏర్పడిన విభేదాల నేపథ్యంలో కొంతకాలంగా అతనికి మానసిక స్థితి కూడా సరిగా లేదు. రమేష్ ఆచూకీ కోసం ఎంత ప్రయత్నించినా ఫలితం లేక పోవటంతో అతని సోదరుడు మైలు రామ్మోహన్ రావు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. రమేష్ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తోట్లవల్లూరు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పోలీసులకు పట్టుబడిన ఘటన మండ లంలోని చినపులిపాక వద్ద జరిగింది. వల్లూరు పాలెం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను కంకిపాడు అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను చినపులిపాక వద్ద శుక్రవారం ఉదయం ఎస్ఐ విశ్వనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకు న్నారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

రైతు సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



కలిదిండి: రైతన్నల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో రూ.26.50 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని శుక్ర వారం ఆయన కేడీసీసీ చైర్‌పర్సన్ తాతినేని పద్మా వతితో కలసి ప్రారంభించారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నేత దూలం వీరశ్యామ్ ఫణికుమార్, ఎంపీపీ చందన ఉమామహేశ్వర రావు, జెడ్పీటీసీ సభ్యురాలు బి.సత్యవతి, నేతలు ఎస్.గుర్రాజు, ఎస్.శ్రీదేవి పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



పమిడిముక్కల: వైఎస్సార్ బీమా పథకం ఆపదలో ఉన్నవారికి సాయంగా నిలుస్తోందని సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అన్నారు. మండలంలోని తాడంకి శివారు రెడ్డిపాలెంలో కిలిమి నారాయ ణమ్మ (47) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి వైఎస్సార్ బీమా నుంచి రూ.లక్ష మంజూరైంది. నారాయ ణమ్మ భౌతిక కాయాన్ని సర్పంచ్ జంపాన ధన లక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాం బాబు, కార్యదర్శి బండారు సునీత, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ స్రవంతి సందర్శించి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.10 వేల నగదు అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కొల్లి లక్ష్మి, నాయకులు కూచిపూడి వీరాస్వామి, కొల్లి రాము, బోయి అశ్రియ్య, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

కలిదిండి: ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సాఫల్య సర్వేలో భాగంగా కలిదిండి మండ లంలో జరుగుతున్న పలు పరీక్ష కేంద్రాలను ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు శుక్రవారం పరిశీలిం చారు. 28 పాఠశాలల్లో జరుగుతున్న ఈ పరీక్ష లకు 1216 మంది విద్యార్థులు హాజరైనట్టు ఆయన చెప్పారు.